యాంటమాలజీ ఏం చేస్తోంది?

-గ్రేటర్‌లో,శివారు మున్సిపాలిటీల్లో విజృంభిస్తోన్న దోమలు
-ఇప్పటికే పలు ప్రాంతాల్లో డెంగీ కేసులు
-అయినా జిహెచ్ఎంసీ, జిల్లా వైద్యవిభాగం మొద్దు నిద్ర
-కనిపించని ఏఎల్ఓ..పత్తాలేని ఫాగింగ్
-ఇతర పనులు చెబుతున్నారంటూ తప్పించుకుంటోన్న వైనం
-నియంత్రణ చర్యలు చేపట్టకున్నా..రూ.కోట్లు ఖర్చు

హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త
వేసవి ముగిసి ఇలా వర్షాలు పడుతున్నాయో లేదో..నగరంలో దోమల తీవ్రత అధికమైంది. ప్రమాదకర డెంగీ వ్యాప్తీ మొదలైందని వైద్య వర్గాలు చెబుతున్నాయి.ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో కేసుల నమోదు పెరిగింది. అయినా, జిహెచ్ఎంసి, శివారు మున్సిపాలిటీల్లో మొద్దు నిద్ర వీడడం లేదు. సాధారణంగానే రోమల నియంత్రణ పట్టని ఎంటమాలజీ విభాగం ఇటీవల కాలంలో మరింత ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. వారానికో మారు యాంటీ లార్వ ఆపరేషన్ (ఏఎల్ఓ), ఫిర్యాదులను బట్టి ఫాగింగ్ చేయాల్సి ఉండగా, రెండు, మూడు నెలలకోమారు కూడా సిబ్బంది కనిపించడం లేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినా..క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రేటర్‌లోని ఎంటమాలజీ విభాగంలో సుమారు 2,500 మంది సిబ్బంది ఉన్నారు. దోమల నియంత్రణ, సిబ్బంది వేతనాల కోసం యేటా రూ.10 కోట్లకు పైగా సంస్థ ఖర్చు చేస్తోంది. అయినా ఫలితం కనిపించకపోగా దోమ కాటు వ్యాధులు అధికమవుతుండడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతారాహిత్యంతో నగరవాసులు అనారోగ్యం పాలవుతున్నారు.కొన్ని రోజుల ప్రాటు ఏఎల్ఓ, ఫాగింగ్ నిలిచిపోతోంది. దీనిని సాకుగా చూపుతోన్న సిబ్బంది, ఆయా పనులు అప్పగించని సమయంలోనూ దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంలేదు. నెలల తరబడి రాకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తే..జిహెచ్ఎంసిలో అన్ని పనులూ మాకే చెబుతారు. అందుకే రాలేకపోతున్నామని సిబ్బంది



నమాధానం చెబు తుండడం గమనార్హం.

ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ప్రైవేటు ఆసుపత్రులు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, ఫీవర్ ఆస్పత్రి వంటి ఆసుపత్రులతో పాటు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా కేసులు నమోదవుతున్నాయి. సాధారణంగా జులై నెలను డెంగీ ప్రారంభ దశగా దాన్ని డెంగీపై అవగాహన పెంచే మాసంగా అధికారులు చూస్తారు. అది 3 నెలల పాటు దశలవారీగా పెరుగుతూ సెప్టెంబర్ నెలకు అత్యధిక సంఖ్యలో కేసులు వస్తాయి. ఈసారి వరుసగా కురుస్తున్న వర్షాలతో మే చివరి వారంలోనే ప్రతాపం చూపడం మొదలైంది. కాబట్టి జూన్‌లో కేసులు బాగా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసి తదితర విభాగాలతో సమన్వయం చేసుకుని డెంగీని ఎదుర్కొవాలని మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల వైద్య విభాగం సిద్ధమకపోవడం గమనార్హం. మెడికల్ క్యాంపులు, ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్న దాఖా లు కనిపించడం లేదు.గతంలో ప్రజల్లో అవగా హన తీసుకురావడానికి ఫ్రైడే.. డ్రైడే కాన్సెప్ట్‌ను విజయవంతం చేయడం. తదితర అంశాలపై సిబ్బందిని సమాయత్తం చేశారు. నగరంలో అత్య ధిక కేసులు నమోదయ్యే అవకాశం ఉన్న ప్రాం తాల ప్రత్యేకంగా ముందస్తు చర్యలు తీసు కోవాలని పలువురు కోరుతున్నారు.

ఫీవర్, గాంధీలో రోగుల క్యూ...

నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి, సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి అవుట్ పేషెంట్ విభాగానికి రోగుల క్యూ కట్టారు. నగరంతో పాటు రాష్ట్రం లోని జిల్లాలకు చెందిన రోగులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఓపీ విభాగం కిక్కిరిసింది. రోగుల రద్దీకి అనుగుణంగా ఓపీ కంప్యూటర్ చిట్టీ కౌంటర్లు లేకపోవడంతో గంటల తరబడి క్యూలైన్ల లో నిలబడే దుస్థితి దాపురించింది.ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు ఉచితంగా అందడంతో ఓపీ రోగుల సంఖ్య క్రమంగా పేరుగుతోందని ఆస్పత్రి పాలనా యంత్రాంగం అధికారి ఒకరు తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో దగ్గు, జలుబు, జ్వరం, వైరల్ ఫీవర్లు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గాంధీ సూపరింటెండెంట్ రాజారావు సూచించారు. ఓపీ విభాగానికి వచ్చే ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందేలా కార్యాచరణ రూపొంది అమలు చేస్తు న్నామని వివరించారు.

మూసీ వరదనీటి ప్రాంతాల్లో దోమల బెడద..

మూసీ వరద నీటి కాలువ పరిసర బస్తీలు, కాలనీల్లో దోమల బెడద నానాటికి తీవ్రమవుతోంది. రాత్రి వేళల్లో కంటి మీద కునుకు ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. 15 రోజులకు ఒకసారైనా ఫాగింగ్ చేయాల్సిన ఎంటమాలజీ విభాగం కొన్ని ప్రాంతాల్లో నెలలు గడుస్తున్నా పట్టిం చుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై క్షేతస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచ నలు చేయాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.గోల్నాక, అంబర్‌పేట, బతుకమ్మకుంట, నల్లకుంట, శివారు ప్రాంతాల పరిధిలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు చెత్తాచెదారానికి నిలయాలుగా మారుతున్నాయి. మల్కాజిగిరి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు మురికి కుంటలను తలపిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఎంటమాలజీ విభాగం అధికారుల లెక్కల ప్రకారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఆరు డివిజన్లకు సంబంధించి ఆరు ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. బోడుప్పల్, గౌతంనగర్‌లో ఫాగింగ్ యంత్రం లేకపోయినా పట్టించుకునేవారు కరువయ్యారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాద్ వార్త

అందాల భామల హంస నడక

-అట్టహాసంగా మిస్‌వరల్డ్ ఫైనల్ పోటీలు

హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త
బాలీవుడ్ తారల ప్రదర్శనల నడుమ హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా ప్రపంచ సుందరి-2025 ఫైనల్ పోటీలు జరిగాయి. తెలంగాణ చేనేత వస్త్రాలతో రూపొందించిన భారతీయ సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్‌లు ఆకట్టుకున్నారు.మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు 108 దేశాల అందాల భామలు పోటీ పడిన విషయం తెలిసిందే. సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో అందాల భామలు పాల్గొని తమ ప్రతిభను చాటడంతోపాటు, నగరంలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు.శనివారం రాత్రి జరిగిన ఈ పోటీలకు జడ్జిలుగా జూలియా మోర్లీ, సోనూ సూద్, సుధారెడ్డి, దగ్గుబాటి రానా, జయేష్ రంజన్, మనూషి చిల్లర్, నమ్రత శిరోధ్కర్, డోనా వాల్క్ష వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సిఎం కుటుంబ సభ్యులు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

రెండు నెలలలో మంచి నీరు ఇవ్వకపోతే జలమండలిని ముట్టడిస్తాం

-ఎంపి ఈటల రాజేందర్

హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి రాజకీయ పరమైన మీటింగ్స్‌కి తప్ప ప్రజల సమస్యలపై మీటింగ్ పెట్టడానికి తీరిక లేదు.సంవత్సరన్నర అయినా సమస్యలు పరిష్కారం చేసే దిక్కు లేదని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం బీజేపీ కార్పొరేటర్లతో కలిసి జలమండలి ముందు ఆయన ధర్నాకు దిగారు. తర్వాత జలమండలి ఎండీతో సమావేశమైన ఎంపీ ఈటల రాజేందర్ భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం వచ్చినా పనులు పూర్తికాలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీటి సరఫరా అందించాలన్నారు. రెండు నెలల్లోగా శివారు ప్రాంతాల్లో మంచినీరు సరఫరా అందించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమని తెలిపారు.'సంవత్సరన్నర కాలంగా కార్పొరేటర్లు ఎన్ని రిప్రజెంటేషన్లు ఇచ్చిన 5 పైసలు కూడా మంజూరు చేయలేదు. మంచినీటి సరఫరా కోసం కొత్త విస్తరణ పనులు లేవు. కొత్త డ్రైనేజీ లేదు. మీరే పైపులు తెచ్చుకోండి అని చెప్తున్నారు. ఒక వైపు విశ్వనగరం అంటారు.. ఆ స్థాయిలో పన్నులు వసూలు చేస్తున్నారు కానీ సదుపాయాలు మాత్రం కల్పించడం లేదు. మురుగు నీరు ట్రీట్మెంట్ చేసిన పాపానపోలేదు. మురుగునీరు రోడ్డు మీద పారుతున్నాయి.

బిజెపి కార్పొరేటర్లు, ఆపార్టీ నేతలతో కలిసి జలమండలి ముందు ధర్నా నిర్వహిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటి?

వెంటనే మురికి కాలువలు, పైపులోని పూడికలు క్లియర్ చెయ్యాలి. లోతట్టుప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలి. నీళ్లు నిలవకుండా ఏర్పాట్లు చేయాలనీ ఎండీకి సూచించా. మిషన్ భగీరథ కోసం 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తరువాత కూడా నగరవాసులు మంచినీళ్ళ కోసం ఇబ్బందిపడుతున్నారు.4,5 రోజులకు ఒక సారి నీళ్లు వస్తున్నాయి.కొత్త కాలనీలు, అపార్టుమెంట్లకు కనెక్షన్ ఇవ్వడం లేదు.డబుల్ బెడ్ రూంలకు అయితే అతిగతీ లేదు. ట్యాంకర్ కొనుక్కుంటూ కూలిచేసుకుంటే వచ్చిన డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు పరిష్కారం లేకపోయినా శివారు ప్రాంతానికి మంచినీటిని వెంటనే అందించాలని కోరాము.ఈ ముఖ్యమంత్రి రాజకీయ పరమైన మీటింగ్స్ కి తప్ప..ప్రజల సమస్యలపై మీటింగ్ పెట్టడానికి తీరిక లేదని విమర్శించారు.

పని మనుషులతో 'పారాహుషార్'

- జాలిపడితే ఉన్నదీ ఊడ్చేస్తారు - నగరంలో ఇటీవల నాలుగైదు ఘటనలు - వ్యక్తిగత సమాచారాలు ముఖ్యమంటున్న పోలీసులు

హైదరాబాద్, మే31, ప్రభాతవార్త:
అయ్యోపాపమని, జాలిపడి పనిలో పెట్టుకుంటే ఆ తర్వాత బాధపడాల్సి వస్తుంది. అమాయకంగా ఉన్నట్లు నటిస్తారు.. ఏ పనయినా చేస్తామని నమ్మిస్తారు.. మన పనివారే అని కుటుంబంలో ఒకరులా అనుకుంటే ఎన్నో దారుణాలు జరగవచ్చు. తిన్నింటివాసాలు లెక్కపెట్టేవారు చాలా మందే ఉన్నారు. కనీసం మానవత్వం లేకుండా హత్యలు చేసేందుకు కూడా వెనుకాడరూ. ఇక చిల్లిగవ్వ లేకుండా అంతా ఊడ్చేచి బజారున పడేస్తారు. ఇక చేసేదేమిలేక పోలీస్‌స్టేషన్ మెట్లెక్కవడమే...ఇలా నగరంలో నలభై రోజుల్లో నాలుగు ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ వెంకటగిరిలో ఇంటి యజమానిని హత్య చేసి నగదు, బంగారు అభరణాలతో భార్యభర్తలు పారిపోయారు. గత నెలలో కాచిగూడలో ఓ వ్యాపారి ఇంట్లో పని వాళ్లయిన నేపాలీలు భారీ నగదు, బంగారంతో ఉడాయించారు. సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో ఓ వ్యాపారి నమ్మి డ్రైవర్ ఉద్యోగం ఇస్తే ఆరునెలల్లో కారులో ఉన్న రూ.2లక్షలతో సహా పరారయ్యాడు. ఇలా ఎన్నో ఘటనలు జరుగుతున్నాయి. ఇంట్లో పనికి పెట్టుకునేవారు వ్యక్తిగత ఆధారాలు తీసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

పనివారంటే ఆర్థికాశవాదులే...

ఇంట్లో పనివారంటే ఆర్థికంగా లేనివారనే భావించాలి. పూర్తిగా ఎట్టి పరిస్తితుల్లో నమ్మకూడదన్నారు. కేవలం జీతం కోసం పనులు చేస్తున్నట్లుగా చూడాలి. కొందరు మాత్రం నమ్మినబంటు అని అనుకుంటే

ఇంటిగుట్టు రహస్యాలన్ని చెప్పేస్తుంటారు. చివరికి బలవాల్సింది యజమానులే. ఇది ఎప్పటికైన మోసమేనని పోలీసులు చెబుతున్నారు. ఏళ్లుగా ఉన్నా.. పనోళ్లు చిన్నపాటి తప్పులైనా కచ్చితంగా చేసే ఉంటారు. యజమానులు సరిగ్గా గుర్తించక పోవడంతో తప్పించుకోగలుగుతున్నారు. ఎంతటి వారికైన ఆశలు ఉంటాయని తెలుసుకోవాలి. కానీ బయటపడరు. మనకు పరిచయం లేకుండా ముక్కుమోహం తెలియనివారికి పెద్దమొత్తంలో నగదు, బంగారు అభరణాలు ఎట్టి పరిస్థితుల్లో ఒంటరి పనివారికి ఇవ్వకుండా ఇద్దరు, ముగ్గురిని వెళ్లేలా చర్యలు తీసుకోవాలి, లేదంటే డబ్బల వ్యామోహంతో కొత్త ఆలోచనలు రేకెత్తి పారిపోయేందుకు ప్రయత్నించే అవకాశాలు లేకపోలేదని సామాజిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కొంతమంది పనివాళ్లైతే మోసాలే లక్ష్యంగా ఇంట్లో తిష్టవేసి కలివిడిగా ఉంటూ అవకాశం కోసం వేచి ఉంటారని, చిన్నపాటి అవకాశం దొరికిన ఎస్కేప్ అవుతారనే దానికి కాచిగూడ ఘటనే నిదర్శనం. రెండేళ్ల క్రితం మియాపూర్‌లో ఓ యజమానిని వర్కర్ దంపతులు దారుణంగా హత్య చేసి డబ్బులతో సహ సొంత రాష్ట్రానికి వెళ్లిపోయారు. సీసీఫుటేజ్‌ల ఆధారంగా పోలీసులు పట్టుకున్నారు.

వ్యక్తిగత సమాచారాలు తప్పనిసరి...

ఇంటి పనులు ఎప్పుడు కూడా ఏళ్లుగా పరిచయం ఉన్నవారిని తీసుకోవాలి. వారి వ్యక్తిగత సమాచారాలు, వ్యవహారశైలీ తెలియడంతో నమ్మకంగా ఉంటారని పోలీసులు సూచిస్తున్నారు. సెక్యూరిటీ ఏజన్సీ నుంచి కేటాయించుకున్నట్లు అయితే ఆధార్‌కార్డులు, ఇంటి చిరునామా, ఫోన్‌నెంబరుతో పాటు తెలిసిన బంధువుల నెంబరును దగ్గర పెట్టుకోవాలి. ఆస్తుల వివరాలు, నగదు నిల్వ సమాచారాలు, బ్యాంకు లావాదేవీలు, ముఖ్యమైన వస్తువులు వారి కంటపడకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని పేర్కొంటున్నారు. వారి కదలికలు, ఫోన్‌సంభాషణలపై నిఘా ఉంచాలి. ఇంటి పని చేసే మహిళలు, కారు డ్రైవర్లు, తోటమాలి, పీఏలు ఇలా ఎవరైన అతిగా నమ్మడం సన్నిహితంగా ఉంటే ఎప్పటికైన ప్రమాదమనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పనివాళ్లతో వీక్‌నెస్‌లు తెలియకుండా ఉంటూనే కఠినంగా వ్యహరించాలని పోలీసులు చెబుతున్నారు.

మలక్ పేట్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

-యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశం

మలక్ పేట్ లో పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు

మలక్ పేట ,మే 31, ప్రభాతవార్త: మలక్ పేట రైల్వే స్టేషన్ వెంబడి మలక్ పేట నల్గొండ చౌరస్తా వరకు శుక్రవారం నుంచి మురుగునీరు రోడ్లపై పొంగి ప్రవహిస్తుండడంతో ఇబ్బందికర పరిస్తితులు తలెత్తాయి. మురుగునీరు రోడ్లపై పొంగి ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తి ట్రాఫిక్ జామ్ అయిన సంఘటన విదితమే. మలక్ పేట్ రైల్వే స్టేషన్ రోడ్డు వెంబడి నల్గొండ చౌరస్తా వరకు రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జలమండలి ఇడి మయాంక్ మిట్టల్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకున్నారు. వర్షం పడిన ప్రతిసారి ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీరును మూసిలో కలిపే జంక్షన్ లైన్ దెబ్బ తినడంతో ఈ సమస్య తలెత్తుతుందని స్థానికులతో పాటు అధికారులు వివరించడంతో వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిష్కార మార్గాల గురించి అక్కడే చర్చించారు. దాదాపు 100 మీటర్ల మేర ఉన్న పైప్ లైన్ లో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు, చెత్తను తొలగించడానికి హై ప్రెజర్ జెట్టింగ్ మిషన్ తో చర్యలు చేపట్టాలని సూచించారు. లేని పక్షంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తకుండా కొత్త పైప్ లైన్ నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పేర్కొన్నారు.
ప్రయాణికులు సహకరించాలి: ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు.... మలక్ పేటలో మురుగునిరు రోడ్లపై పొంగి ప్రవహిస్తుండడంతో మరమ్మతు పనులను చేపట్టడం జరిగిందని, చాదర్ ఘాట్ నుంచి నుంచి మలక్ పేట్ నల్గొండ చౌరస్తా వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందని ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. మరమత్తు పనులు పూర్తి అయ్యేవరకు చాదర్ ఘాట్ నుంచి నుంచి దిల్ షుక్ నగర్ వైపు వచ్చే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించాలని సూచించారు. ప్రయాణికులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

-పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం
-అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం : డిసి

అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :
బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్,డిప్యూటీ కమిషనర్ రవి కుమార్,అదనపు డిసిపి శ్రీనివాస్ రావులు సూచించారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో బక్రీద్ పండుగ సందర్భంగా పారిశుధ్యంపై వివిధ విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్,,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ,అదనపు డిసిపి శ్రీనివాస్ రావులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మసీదు,ప్రతి ఈద్గా ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని నీటి సదుపాయాన్ని కల్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించాలని,వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు.బక్రీద్ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.వెస్టేజ్‌ను ఓ కవర్‌లో ఉంచి చెత్త ఆటోలకు అందించాలని ఎక్కడపడితే అక్కడ వేసి రోడ్లను అపరిశుభ్రంగా మార్చవద్దని సూచించారు.పారిశుధ్య సిబ్బంది బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేశారని ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోని జిహెచ్ఎంసి అధికారులకు సహకరించాలని డిసి రవి కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బక్రీద్‌కు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని బహిరంగంగా రోడ్లపై జంతువుల వ్యర్థాలను పారివేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు,రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో,సబ్ ఇన్స్ పెక్టర్లు,ఎఎంఓహెచ్,వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్,ఎస్ఎస్,ఎస్ఎఫ్ఎ,ఎస్ జవాన్లు,ఎంఐఎం ,కాంగ్రెస్ నాయకులు నవాజుద్దీన్,ఆరీఫ్, ఇస్మాయిల్,నయూమ్, ధనంజయ్,తదితరులు పాల్గొన్నారు.

వేషాలు మార్చుతూ దొంగతనాలు

-తెలిసిన, బంధువుల ఇళ్లే టార్గెట్
-మాయలేడిని అరెస్ట్ చేసిన పోలీసులు

సికింద్రాబాద్, మే 31 ప్రభాతవార్తః
తెలిసిన వారు, బంధువుల ఇండ్లనే టార్గెట్ చేసుకొని వేషాలు మార్చుతూ దొంగతనాలకు పాల్పడే మాయలేడిని వారాసిగూడ పోలీసులు ఎట్టకేలకు వారాసిగూడ పోలీసులు అరెస్ట్ చేసి కటకటాలు లెక్కింపజేస్తున్నారు. దాదాపు 500 సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పోలీసులకు చిక్కకుండా రకరకాల వేషాలు వేస్తూ పోలీసులను, దర్యాప్తు తప్పుదారి పట్టించే విధంగా ఆ లేడి వేసిన స్కెచ్‌ను పోలీసలు చిత్తు చేశారు. ఈనెల 23న పార్సిగుట్టలో జరిగిన దొంగతనాన్ని పోలీసులు ఛేదించారు. ఈస్ట్‌జోన్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చెల్ జిల్లా అల్వాల్ బొల్లారంకు చెందిన గడ్డమీద స్వర్గియ శ్రీనివాస్ భార్య విజయలక్ష్మీ(45) రియల్ ఎస్టెట్ చేసేది. ఈజీ మనికోసం దొంగతనాల దారి పట్టింది. పార్సిగుట్టకు చెందిన దుర్గా కుటుంబ సభ్యులతో పాటు ఈనెల 23న సాయంత్రం శ్రీకాళహస్తీకి దైవ దర్శనానికి వెళ్లింది. 24న ఉదయం దుర్గా పక్కింటి వారు ఫోన్‌చేసి మీ ఇంటి తాళాలు పగలగొట్టి, ఆలాగే బీరువా కూడా తెరిచి ఉందని

వివరాలను వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డి, సీఐ మధుసూదన్‌రెడ్డిలు

సమాచారం అందించారు. యాత్ర పూర్తయిన తరువాత ఆమే నివాసానికి చేరుకుని దాదాపు రూ. ఎనిమిది లక్షల విలవచేసే 8తులాల బంగారు ఆభరణాలు, ఒక కేజీ, 167 గ్రాముల వెండితో పాటు నగదు రూ. 38వేలు దొంగిలిచ్చబడినట్లు గుర్తించింది. ఈ మేరకు వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో మాత్రం చుక్కలు చూడాల్సి వచ్చింది. ఎంతకూ ఒక్క క్లూ కూడా లభించకపోవడంతో చిలకలగూడ డివిజన్ ఏసీపీ కే. శశాంక్‌రెడ్డి కేసు దర్యాప్తులో భాగం తీసుకున్నారు. ఆయన సలహాలు, సూచనలతో పోలీసులు అహర్నిశలు శ్రమించారు. ఎట్టకేలకు నిందితురాలు గడ్డమీద విజయలక్ష్మీని అరెస్ట్ చేసి ఆమే వద్ద నుంచి బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నారు.

చిత్తారమ్మ బస్తీలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న రాజేశ్వరరావు

కెపిహెచ్బి కాలనీ, మే 31, ప్రభాతవార్త

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్, చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్ రూమ్ సైట్లో ఆంజనేయ స్వామి, గణపతి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడి ఆలయంలో గత మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా, పంచమి శుభముహూర్తంలో వైభవంగా ప్రతిష్ట మహోత్సవం కొనసాగుతోంది. ఇక్కడి ఆలయ నిర్మాణదాత వడ్డేపల్లి రాజేశ్వరరావునీ ఘనంగా పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయ అర్చకుల వేద ఆశీర్వచనములతో ఆశీర్వదించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, ఆలయధ్వజారోహణం, శాంతి హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ గురించి రాజేశ్వరరావు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, రాజేందర్ ప్రసాద్, డివిజన్ నాయకులు వాణి నాయుడు, చంద్రప్రకాష్ రెడ్డి, నరేందర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, కన్నన్, పద్మారావు, రూప మహిళా భక్తులు పెద్ద ఎత్తున హాజరైనారు.

ఏఎస్ రాజు నగర్‌లో ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్

ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కెపిహెచ్బి కాలనీ, మే 31, ప్రభాతవార్త

నో టొబాకో డే సందర్భంగా ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ స్టాఫ్ డా.శ్రావణి కుమారి, డా.ప్రభాకర్, డా. సాయి మనోజ్ రేడియాలజీ అంకాలజిస్ట్, సాయిబాబా వారు సంయుక్తంగా ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొనీ స్క్రీనింగ్ టెస్ట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నర్సింహా నాయుడు, పీ.ఎస్ రాజు, నర్సింహా రెడ్డి, ఏకాంబరం కాలనీ వాసులు పాల్గొన్నారు.

జాతీయ రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడుగా మనోహర్‌రెడ్డి

జాతీయ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్రాల ఉపాధ్యక్షులుగా నియమితులైన సైకం మనోహర్ రెడ్డి

హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త

జాతీయరెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల (ఏపీ, టిఎస్) ఉపాధ్యక్షులుగా సైకం మనోహర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఓసీ సంక్షేమ సంఘం, రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జి.కరుణాకర్‌రెడ్డి తన కార్యాలయంలో నియమక పత్రాన్ని అందజేశారు. అనంతరం కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ మనోహర్‌రెడ్డి గత ఐదెండ్ల నుంచి వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంతోపాటు వాకర్స్ క్లబ్ హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రెడ్డి సామాజిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నేపథ్యంలో ఈ పదవిలో నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పేదరెడ్డి సమస్యలతోపాటు ఓసీలో జరుగుతున్న విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతనన్నారు. రెండు రాష్ట్రాలలో రెడ్డి కార్పొరేషన్కు తగిన నిధులు కేటాయించి నిరుపేద రెడ్డిలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సలిపెల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

-బిఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్‌గౌడ్



సర్కిల్ 14 డిసికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోషామహల్,మే 31ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి సర్కిల్ 14 డిప్యూటి కమీషనర్ దుబ్బాక లావణ్యను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షా కాలం కావడంతో నాళా,కచ్చామోరీల పూడికతీత పనులు వెంటనే చేపట్టి వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీటి కారణంగా స్థానికప్రజలు అనేక ఇబ్బందులకు గురై అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుచర్యలు చేపట్టడంలో ఆనంద్‌కుమార్ డిప్యూటి కమీషనర్‌కు వినతిపత్రంలో అందచేశారు. కాగా విద్యుత్ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూ బేగంబజార్ డివిజన్ ట్రాన్స్‌కో డి.ఇ పర్వత్ అలీకి వినతి పత్రం అందచేశారు. బిఆర్ఎస్ నాయకుల స్థానిక ప్రజలతో కలిసి విద్యుత్ విభాగం అధికారులకు ఆనంద్‌కుమార్‌గౌడ్ సూచించిన ప్రాంతాలల్లో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వర్షాలు కురిసిప్పుడల్లా నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలుతలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అనేక ప్రాంతాలలో వివిధ కారణాల వల్ల విద్యుత్‌స్థంబాలు,ఒక వైపు వంగిపోగా,కొన్ని ప్రాంతాలల్లో వర్షం వచ్చినప్పుడల్లా కరెంట్ షాక్ కొడుతున్న విద్యుత్ స్థంబాలను తొలగించి నూతన స్థంబాలను ఏర్పాటు చేయాలని, కంచలేని ట్రాన్స్ ఫార్మర్‌లకు కంచ ఏర్పాటుచేయాలని కోరారు. అధికారులను కలిసి వారిలోబిఆర్ఎస్ నాయకులు ప్రియాగుప్త, అహ్మద్, ముఖేష్, సుమన్‌కుమార్, విజయ్, దుర్గారాజ్ పాల్గొన్నారు.

క్యాన్సర్లపై మాట్లాడడానికి మహిళలు ఇబ్బందులు పడుతున్నారు : నారా బ్రహ్మణి

హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త: దేశంలో మహిళలకు వచ్చే పలు క్యాన్సర్లపై చర్చించడానికి మహిళలు మాట్లాడడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రహ్మణి అన్నారు. శనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో రెండు రోజుల పాటూ గైనకాలజికల్ ఆంకాలజీ లైవ్ వర్క్ షాపును ఆమె జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలలో ఏర్పడే గైనకాలజికల్ క్యాన్సర్ మహమ్మారిగా మారి లక్షలాది కొత్త కేసులు నమోదు అవుతున్నాయని, ఈ క్యాన్సర్లపై ఇలాంటి వర్క్ షాపు నిర్వహించడం సంతోషదాయకమని చెప్పారు. తనకు వైద్యవిద్యపై ఎంతో ఆసక్తి ఉండేదని అయితే తాను వైద్యురాలు కాలేకపోయినా హాస్పిటల్ ద్వారా ఆ కోరిక తీరుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి మరిన్ని సమస్యలతో భాదపడుతున్నారని అన్నారు. వీరికి సరైన అవగాహన లేక ఎన్నో సమస్యలను దూరం చేసుకోలేక పోతున్నారని, మహిళలలో మరింత అవగాహన కలిపించడానికి కృషి చేస్తామని చెప్పారు. మెడికల్ డైరెక్టర్ డా. టియస్ రావు మాట్లాడుతూ వైద్యులు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా రోగులకు మంచి చికిత్స అందించగలుగుతారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైద్యులు కొత్త మెళకువలు తెలుసుకోవడమే కాకుండా వైద్య విధానాలలో అందుబాటులోనికి వచ్చిన ఆదునిక చికిత్సా పద్ధతులను అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు.

ముఖ్యంగా యువ వైద్యులకు ఇది మంచి అవకాశమని ఎంతో అనుభవం గడించిన వైద్యుల ద్వారా అవగాహన పెంచుకోవడానికి వీలవుతుందని చెప్పారు. ఈ వర్క్ షాపులో గైనకాలజికల్ ఆంకాలజీలకు సంబంధించిన శస్త్ర చికిత్సలను డా. ఆర్ రాజగోపాలన్, సర్జికల్ ఆంకాలజిస్టు నేతృత్వంలో సర్జికల్ ఆంకాలజిస్టులు డా.సుజిత్ పట్నాయక్, రాహుల్ సూరపనేని, డా.సృజన్ సందేశ్ శుక్లా, డా.జేబా ఉసేఫి బృందం చేస్తున్న శస్త్ర చికిత్లను నేరుగా ఆపరేషన్ థియేటర్ నుండి లైవ్‌గా చూపించి దానిని వివరించడం, దానిపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ బోర్డు సభ్యులు డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్,ఫణికోటేశ్వరరావు, మెడికల్ సూపర్నింటెండెంట్, డా. కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్ - అకడమిక్స్, డా. రాజగోపాల్, సర్జికల్ ఆంకాలజిస్టులతో పాటూ పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శ్రీవేంకటేశ్వరస్వామి షోడశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలు

నాంపల్లి, మే 31 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఎస్‌బిహెచ్ కాలనీ గాంధీనగర్‌లో ఉన్న శ్రీసంగమేశ్వరస్వామి, శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి షోడశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలు నేత్రపర్వంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి తెలిపారు. జూన్ 3 మంగళవారం నుండి 8 ఆదివారం వరకు వైభవోపేతంగా స్వామివారికి నిర్వర్తించే విశేష కైంకర్య విలురాలను తెలిపారు. 3 మంగళవారం రాత్రి 7గంటల నుండి ప్రబంధ పారాయణం; 4 బుధవారం ఉదయం 7గంటల నుండి సేవాకాలం, రాత్రి 7గంటల నుండి పరమ పదోత్సవం; 5 గురువారం ఉదయం 8గంటలకు ఉత్సవారంభ స్నపనము, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురారోపణం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, చతుష్టానార్చన, ధ్వజాది హోమం, ధ్వజారోహణం; రాత్రి 7గంటల నుండి నిత్యహోమం, బేరీపూజ, దేవతాహ్వానము, నిత్యపారాయణాదుల ప్రారంభం; 6 శుక్రవారం ఉదయం 9గంటల నుండి నిత్యహోమం, శ్రీలక్ష్మీ సుదర్శనయాగం, ఎదుర్కోలు ఉత్సవం, నిత్యహోమం; రాత్రి 7గంటల నుండి నిత్యహోమము, రథోత్సవం, శ్రీవారి కళ్యాణోత్సవం; 7 శనివారం ఉదయం 9గంటలకు మహాపూర్ణాహుతి, చక్రస్నానము, కుంభ ప్రోక్షణ; రాత్రి 5గంటలకు శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాపన, ధ్వజారోహణం, రాత్రి 8గంటలకు దోలోత్సవం, కార్యక్రమ పరిసమాప్తి, పండిత సన్మానం, వేద ఆశీర్వచనం; 8 ఆదివారం ఉదయం 8గంటల నుండి శతఘటాభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయని అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి ఆయా కైంకర్యాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

లక్ష్మీగణపతి ఆలయం అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కాశీనాథ్‌శర్మ

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త: నాలుగుదశాబ్దాలకుపైగా సుదీర్ఘకాలం పాటు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం అర్చకుడిగా పనిచేసిన వ్యక్తి కాశీనాథ్‌శర్మ అని ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు అన్నారు. శనివారం లక్ష్మీగణపతి దేవాలయంలో ప్రధాన అర్చకుడిగా పదవీ విరమణ పొందిన కాశీనాథ్‌శర్మ అభినందన సత్కార సభ జరిగింది. ఆలయం సమగ్రాభివృద్ధికి ప్రధాన ఆర్చకుడిగా విశేషంగా కృషి చేసిన వ్యక్తి కాశీనాథ్‌శర్మ అన్నారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురి ప్రశంసలు అందుకున్న ఇ.కాశీనాథ్‌శర్మ అభినందనీయులు అని అన్నారు. ఆలయానికి సంబంధించి దూపదీపనైవేద్యాలు, గణపతి నవరాత్రోత్సవాలు, ఆలయానికి సంబంధించి దాతల నుంచి విరాళాలు సేకరణ వంటి అంశాలపై ఎంతో శ్రద్ధ వహించారన్నారు. ఆధ్యాత్మిక ఇత్యాది కార్యక్రమాల నిర్వహణలో శాస్త్రబద్ధంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్రపోషించారన్నారు. 45 సంవత్సరాల కింద ఇదే దేవాలయంలో అర్చకుడిగా విధుల్లో చేరిన కాశీనాథ్‌శర్మ ఇదే దేవాలయంలో పదవీ విరమణ పొందడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఆలయం పూర్వ చైర్మన్‌లు బిఎన్. శ్రీనివాస్‌రావు యాదవ్, యు.రామోహన్‌రావు, ఈవో లక్ష్మారెడ్డి, దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచార్యులు, బాబ్జీ, సురేశ్ యాదవ్, విడి.కృష్ణ, దినేష్, అభిషేక్ కెన్నడి, సురేంద్, రాకేశ్, భాస్కర్, హఫీజ్, భాగ్యలక్ష్మి, గుండ్ల గజానంద్, శివ, శ్రీను, సత్యనారాయణ, బాబురావు, లక్ష్మణ్, గణేష్, గుర్రం శంకర్, చంద్రకళ, రవి, వంశీ, రామమూర్తి, రమణ, ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన అర్చకుడు కాశీనాథ్‌శర్మను సత్కరించిన దృశ్యం

పలు పనులను పరిశీలించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్

జీడిమెట్ల, మే 31, ప్రభాతవార్త

జాతీయ రహదారి 44 నుండి చింతల వరకు వరకు చేపట్టే పైప్ లైన్ రోడ్డు వెడల్పు పనులును శనివారం కమిషనర్ ఆర్ వి కర్ణన్ పైప్ లైన్ రోడ్ స్ట్రీట్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఫాక్స్ సాగర్ నుండి కెమికల్ నాలకు డ్రైనేజీ డైవర్షన్ పైపు లైన్ పొడిగింపు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్, ఎస్ఎన్‌డిపిసి ఈ కోటేశ్వర రావు, జోనల్ ఎస్ఈ చిన్న రెడ్డి, లేక్స్ ఈఈ నారాయణ, డిసి టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారి ఆత్మహత్య

ముషీరాబాద్, మే 31, ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులతో ఒక చిరు వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డి.సంతోష్ కుమార్ (42)కు మహేశ్వరంకు చెందిన స్వప్నతో 2015 లో వివాహం జరిగింది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సంతోష్‌కుమార్ రామ్‌నగర్ చౌరస్తాలో ఒక షాపును నడుపుతున్నాడు. గత ఇరవై రోజుల క్రితం వ్యాపార నిమిత్తం అవసరం ఉందని సంతోష్‌కుమార్ స్వప్న తండ్రి సుధాకర్‌ను రెండు లక్షల రూపాయలు అడిగి తీసుకున్నాడు. శుక్రవారం ఉదయం సంతోష్ షాపులో ఫ్యానుకు ఉరి వేసుకున్నాడని స్థానికులు సుధాకర్‌కు ఫోన్ చేయటంతో, సుధాకర్ వెంటనే షాపుకు వెళ్లి సంతోష్‌కుమార్‌ను గాంధీ హాస్పటల్‌కు తరలించారు. అప్పటికే సంతోష్‌కుమార్ మృతి చెందాడని, బహుశా ఆర్థిక ఇబ్బందుల వల్లనే సంతోష్‌కుమార్ ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని కుటుంబసభ్యులు భావిస్తున్నారు. సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ముషీరాబాద్ పోలీసులు తెలిపారు.

ఒంటరిగా ఉన్న మహిళపై దాడి

పేట్ బషీరాబాద్, మే 31, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి దేవరంజల్‌లోని ఓ ఇంట్లో.. ఒంటరిగా ఉన్న మహిళపై దాడి జరిగింది. సతీష్, ప్రమోద్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో గొలుసును లాక్కొని పారిపో యారు. శనివారం పోలీసులు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి చోరీ చేసిన బంగారు గొలుసు (3 తులాలు), ఒక ద్విచక్ర వాహనం, చరవాణి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితుల్లో ఒకరైన ప్రమోద్ కుమార్ అనే వ్యక్తిపై గతంలో సైతం కిడ్నప్ కేసు ఉన్నట్లు మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ కోటి రెడ్డి వివరాలు వెల్లడించారు.

లోకమాత రాణి అహల్య బాయి దేశ మహిళలకు స్ఫూర్తిదాయకం

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త: లోకమాత రాణి అహాబ్యాయి 300 వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. లోకమాత రాణి అహల్య బాయి హోల్కర్‌కు నివాళులు అర్పిస్తూ జరిగిన ర్యాలీ గాంధీనగర్ డివిజన్‌లోని కెనరా బ్యాంక్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ మన దేశం లో ఏనో దేవాలయాలు నిర్మించిన రాణి అహల్య బాయి ఆ మహనీయురాలి మన దేశ మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఆమె ధైర్యం నేటి మహిళలకు నాయకత్వానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షు లు శ్యాంసుందర్ గౌడ్, ముషీరాబాద్ అసెంబ్లీ కార్పొరేట ర్లు సుప్రియ నవీన్ గౌడ్ ,రచన శ్రీ, పావని వినయ్ కుమార్, రవి చారి , జిల్లా బీజేవైఎం అధ్యక్షులు మద్దూరి శివాజీ, కార్యదర్శి అనిల్ కుమార్, బీజేవైఎం ముషీరా బాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం నవీన్ ముషీరాబాద్ అసెంబ్లీ పరంగా ఉన్న డివిజన్ అధ్యక్షులు కంచి కుమార్, సాయి కృష్ణ యాదవ్, గడ్డం సతీష్, రాజశేఖర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్వేరు సత్యనారాయణ మరియు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు ,మహిళా మోర్చా నాయకురాలు , బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

మొహర్రం సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని డిజిపికి వినతి

రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేంద్రను కలిసి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి మైనార్టీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్,మే 31 ప్రభాతవార్త : మొహర్రం సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్‌ను కలిసి పాతబస్తీ చార్మినార్ నియోజకవర్గం దారుషిఫా ప్రాంతానికి చెందిన రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ వినతి పత్రం అందజేశారు. జూన్ నెల 27వ తేదీన మొదటి మొహర్రం ప్రారంభం అవుతుందని, జూలై ఆరవ తేదీన మొహర్రం జరగనున్నదని, మొహర్రం సందర్భంగా ఊరేగింపులు నిర్వహిస్తున్నందున గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని డిజిపి డాక్టర్.జితేందర్‌కు అందజేసిన వినతి పత్రంలో ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రెహ్మాన్ పాల్గొన్నారు.

సింగరేణిలో సిఎండిని వేదిస్తున్న సంపత్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, మే 31 ప్రభాతవార్త: సింగరేణిలో అవినీతి, అక్రమాలుచేసి అనేక ఆరోపణలచే తొలగించబ డిన కార్మికుడు జి.కె.సంపత్ కుమార్ కుల అహంకారంతో సిఎండి ఎన్. బలరాం మీద కుల ఆరోపణలు చేశారని, అతనిపై కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టి సంఘం నాయకులు కోరారు. లేని పక్షంలో అన్ని సంఘాలతో కలిసి సామూహికంగా నిరాహారదీక్షలు చేపడతామని సంఘం నాయకులు హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు జి.రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో సిఎండిగా వచ్చిన ఎన్.బలరాం అనేక సంస్కరణలు తీసుకువచ్చి వందశాతం సామాజిక న్యాయం చేస్తున్న అతనిపైన కక్షగట్టిన సంపత్‌కుమార్‌పై కల్పిత, అవాస్తవ ఆరోపణలతో ప్రభుత్వాలకు ఫిర్యాదు చేసి మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో అనేక మంది కార్మికుల వద్ద కోట్లాది రూపాయలు వసూలు చేసి చివరికి చెంచల్‌గూడ జైలుపాలైన ఆయనను హైకోర్టు సైతం మందలించి 50 వేల రూపాయలు జరిమానా విధించిందని వారు గుర్తు చేశారు. అలాగే విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం ఆగస్టు 23,24,25 తేదీలలో సంఘం రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగులను నియమించాలని, ఆర్‌టిసిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన కండక్టర్‌లను నియమించరాదని వారు డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న గవ్వల శ్రీకాంత్

ఉపాసన మార్గాన్ని అనుసరిస్తే అన్ని శుభఫలితాలే : హనుమంతరాయశర్మ

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త: అమ్మవారి కీర్తనలకు విస్తృతంగా ప్రాచుర్యం లభించాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సంగీతజ్ఞుడు, కల్యాణానందపీఠం అధినేత డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ వేదభారతి కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవాల సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, కల్యాణానందపీఠం అధినేత డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ రచించిన 'దేవీ వైభవం' అమ్మవారి సంకీర్తనలను సంగీతరత్న, ప్రముఖ అధ్యాత్మిక గాయకుడు యరగొల్ల శ్రీనివాస్ యాదవ్ బృందంచే 'సంకీర్తనా మాలిక' గాన కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, వై.శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. శ్రీనివాస్‌యాదవ్ స్వర రచన చేసి సుస్వర రాగయుక్తంగా గానం చేసి శ్రోతలను ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యావరణ ప్రేరణ వక్త ప్రకృతి వనం ప్రసాద్ హాజరవగా, డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ ప్రధాన ప్రసంగం చేశారు. సభలో గిరిజన సంక్షేమ శాఖ పూర్వ సంచాలకులు ఓరుగంటి ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, బ్రహ్మశ్రీ వాణీవీణాపాణి శాస్త్రి, సిహెచ్‌వి.పైడేశ్వరరావు యాదవ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.రవీందర్, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, శ్రీ వాసవీ పర్యావరణ ప్రచార సేవాసమితి వ్యవస్థాపకురాలు జూలూరి స్వరూపారాణి వెంకటరమణ, అంతర్జాతీయ విద్యావేత్త,ఎస్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలలో భాగంగా డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ రచించిన 'దేవీ వైభవం' రచించిన కీర్తనలను యరగొల్ల శ్రీనివాస్‌యాదవ్ బృందంచే 'సంకీర్తనా మాలిక' పేరుతో అద్భుతంగా గానం చేశారు. పిఎంకె.గాంధీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న కల్యాణానందపీఠం అధినేత డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ, శ్రీనివాస్‌యాదవ్, వనం ప్రసాద్ తదితరులు

యుద్ధవిమానాలు కొనుగోలులో ఫ్రాన్స్‌లోని కంపెనీతో అధిక ధరలకు ఒప్పందం

-మోదీకి మేక్ ఇన్ ఇండియాకు, స్వాలంభనకు తేడా తెలియదు

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపణ

సైఫాబాద్, మే 31 ప్రభాతవార్త: యుద్ధవిమానాలు కొనుగోలు సమయంలో ప్రతిష్టాత్మకంగా ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రతిపక్షాల అభ్యంతరాలు, సూచనలను, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కాదని, ఫ్రాన్స్‌లోని యుద్ధాల తయారీ దస్సాల్ట్ కంపెనీతో అధిక ధరలకు ఒప్పందం చేసుకోవడం దేశ స్వాలంభనకు ప్రతీకగా ఉన్న హెచ్ఎఎల్‌ను కాదని రైఫేల్ ఒప్పందం చేసుకున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. పార్లమెంట్‌లోని ప్రతిపక్షం సుప్రీంకోర్టులో ఈ ఒప్పందంపై కేసు వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయంగా చెప్పి కేసులేకుండా చేశారని విమర్శించారు. అందువల్లనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ భద్రతకోసం పాకిస్తాన్ యుద్ధంలో రాఫేల్ యు

కంటోన్మెంట్‌లోని లేక్‌ల సుందరీకరణకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లి రామన్నకుంట చెరువును పరిశీలిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మే 31 ప్రభాతవార్త: భవిష్యత్తు తరాలకు బోయిన్‌పల్లి రామన్నకుంట చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులతో కలిసి బోయిన్‌పల్లిలోని రామన్నకుంట చెరువును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ బోయిన్‌పల్లి రామన్నకుంట చెరువు, తిరుమలగిరి లేక్‌ల సుందరీకరణకు ప్రత్యేక నిధులు విడుదల చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. చెరువులను సుందరీకరణ చేస్తే నియోజకవర్గం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. అదే విధంగా లేక్‌లలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, వాటర్ పాల్స్,మురుగునీరు శుద్ధికరణ ఏర్పాటు చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లేక్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని హంగు అర్భాటాలు చేశారు కానీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొన్నారు.

బిజెపిని పటిష్టం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : బి.ఎన్.శ్రీనివాస్

కంటోన్మెంట్ 3వ వార్డు బిజెపి అధ్యక్షులుగా అరుణ్

కంటోన్మెంట్,మే 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డులో బిజెపిని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి మహంకాలి జిల్లా అధికార ప్రతినిధి బిఎన్.శ్రీనివాస్, నాయకులు వినోదమ్మ, దయానంద్‌లు పిలుపునిచ్చారు. శనివారం బిజెపి నేత మాచెర్ల శ్రీనివాస్ అధ్యక్షతన 3వ వార్డు నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా రవిచంద్రన్, చంద్రశేఖర్, ఏ.స్వాతి, సాంబ అశోక్, ప్రధాన కార్యదర్శిగా మధు కొమ్ముల,హరికృష్ణ, కార్యదర్శులుగా మల్లికార్జున్,సునీత, రోషన్, భువనేశ్వరీ, కోశాధికారిగా రకీం దీపలను నియమించినట్లు జిల్లా నాయకులు బి.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబిత, వనిత, అనురాధ, నందిని, విజయలక్ష్మి, ప్రవీణ్, పవన్, నీరజన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్ కార్యకలాపాల విస్తరణకు ఏర్పాట్లు : పద్మారావు గౌడ్

సెట్విన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మే 31 ప్రభాతవార్త: సికింద్రాబాద్ లోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సితాఫలమండీలోని సెట్విన్ కేంద్రంలో నిర్మిస్తున్న కొత్త భవనాల నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా చేపట్టిన నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత దశాబ్ద కాలంలో సెట్విన్ ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతుల విద్యార్థులకు శిక్షణను కల్పించి ఉపాధిని ఏర్పరిచామని, మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించేందుకు వీలుగా అదనంగా వసతిని కల్పించేందుకు భవనాలను నిర్మిస్తున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు.నిర్మాణం పనుల్లో నాణ్యతను పాటించాలని, వివిధ కోర్సుల నిర్వహణకు వీలుగా భవన సముదాయాన్ని నిర్మించాలని పద్మారావు గౌడ్ సూచించారు. కొత్తగా మరో రెండు అంతస్తులను సెట్విన్ కార్యకలాపాలకే కేటాయించనున్నట్లు తెలిపారు. సితాఫలమండీ సెట్విన్ సెంటర్ ఇంచార్జ్ అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హనుమంతరావును అభినందించిన సీనియర్ కాంగ్రెస్ నేతలు

వి.హనుమంతరావును సన్మానిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్,ఆప్సర్ యూసుఫ్ తదితరులు

హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో అడ్వైజరీ కమిటీ నెంబర్‌గా మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావును నియమించిన సందర్భంగా పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, పీసీసీ కార్యదర్శి అఫ్సర్ యూసుఫ్ బాయ్ తదితరులు హనుమంతరావును కలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా విహెచ్‌ను శాలువ, పుష్పగుచ్చాలతో సత్కరించి, మీరు అందించే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరింత కష్టించి పనిచేస్తామని పేర్కొన్నారు.

ఒ.యూ ఎసిపిని ఘనంగా సత్కరించిన రాజేందర్ యాదవ్

ఒ.యూ డివిజన్ ఏసీపి జగన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ర్యాల రాజేందర్ యాదవ్ తధితరులు

తార్నాక, మే 31 ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీ గ్యార జగన్‌ను మర్యాద పూర్వకంగా సీనియర్ నాయకులు, సామాజిక వేత్త ర్యాల రాజేందర్ యాదవ్‌తో పాటు ఆయన బృందం ఒ.యూలోని ఏసీపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనుల్లో అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త

అంబర్ పేట నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్ పరిధిలో డిసిపి ఆఫీస్ ఎదురుగా ఉన్న బస్తీలో రూ.20 లక్షలతో నూతన సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు..అనంతరం ఎమ్మెల్యే కాలేరు బస్తిలోని గల్లి గల్లి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో మంజూరైన పనులను దశలవారిగా ప్రారంభిస్తామన్నారు. గోల్నాక డివిజన్‌లో అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సదర్ కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నల్లకుంట డివిజన్ పరిధిలో న్యూనల్లకుంట,బ్రహ్మణ

గోల్నాకలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్, బాయమ్మగల్లి నుంచి తిలక్‌నగర్ రోడ్డు వరరకు 1.40కోట్లతో సిసి రోడ్డుకు పనులు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. త్వరలో ఈ పనులను ప్రారంభించి నల్లకుంట డివిజన్‌లోని ప్రధాన రోడ్డు మొత్తం సిసి రోడ్డుతో ఆధునీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణరెడ్డి, యు.సోమిరెడ్డి, ఎస్.రాములు, బి.కె.రామ లక్ష్మీ, ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్, ఈ.సుధాకర్‌రెడ్డి,, భచన్, జనార్థన్, సంతోష్, సంతోష్,సురేష్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్ తదితర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిగిసిన 58వ అఖిల భారత యౌవనస్థుల కూటములు

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:

గోల్కొండ క్రాస్ రోడ్డులోని ప్రసిద్ధి చెందిన హెబ్రోను చర్చిలో హెబ్రోను సొసైటీ, ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 58వ అఖిల భారత యౌవనస్థుల కూటములు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా హెబ్రో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధి ఆర్. వీరచారి మాట్లాడారు. ఆలిండియా యూత్ క్యాంప్కు దేశవ్యాప్తంగా క్రైస్తవ యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారన్నారు. హాజరైన ప్రతీ ఒక్కరికి మెరుగైన సౌకర్యాలతోపాటు భోజన, వసతిని కల్పించామన్నారు. ముఖ్య ప్రసంగీకులుగా తిరుపతికి చెందిన బ్రదర్ జయరాజు వాక్యోపదేశం చేశారు. సింగపూర్ నుంచి వచ్చిన బ్రదర్ ఐజియా తిమోతి యువత సన్మార్గంలో నడుచుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. క్రైస్తవం మతం కాదని, యేసు క్రీస్తు బోధనలు అనుసరనీయమన్నా రు. కార్యక్రమంలో భాగంగా శనివా

ప్రసంగిస్తున్న హెబ్రోన్ చర్చ్ సొసైటీ ప్రతినిధి ఆర్. వీరచారి

రం ఉదయం హెబ్రోను చర్చి పరిసరాల్లో సువార్త ర్యాలీని నిర్వహించారు. కూటములు ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, పోలీసులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ, ట్రస్టులకు చెందిన ప్రతినిధులు జానుందర్రారావు, స్టీఫెన్ చిన్నప్ప, ఎం. ఇమ్మానుయేలు, ఆనంద్రరాజు, వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అప్స వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలు

వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలలో మాట్లాడుతున్న కార్పోరేటర్ రచనశ్రీ

ముషీరాబాద్, మే 31, ప్రభాతవార్త: అప్స స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని బండనగర్ కమ్యూనిటీహాల్ నందు నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ రచనశ్రీ హాజరై అప్స మరియు సర్వ్ నీడీ స్వచ్ఛంధ సంస్థలు పేద, మధ్య తరగతి వారికి చేస్తున్న సేవా కార్యక్రమాలని కొనియాడారు. వేసవి కాలంలో పిల్లలలో నైపుణ్యాన్ని వెలికి తీయటానికి, ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, అదే విధంగా పిల్లలు మొబైల్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ్‌నీడి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గౌతం, హిమాయత్‌గనర్ సబ్ పోస్ట్ మాస్టర్ సురేష్ గౌడ్, అప్స కోఆర్డినేటర్ బొట్టు రమేష్, సంస్థ ప్రతినిధులు శ్రావణి, లావణ్య, మంగ, స్థానిక బీజేపీ నాయకులు వెంకటేష్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

సూరారం పిఎస్‌లో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ వాసుల ఫిర్యాదు..

ఫిర్యాదు చేసిన అపార్ట్‌మెంట్ వాసులు

జీడిమెట్ల, మే 31, ప్రభాతవార్త

సూరారం పిఎస్ పరిధిలో మొట్కానిగూడ మోడి ఎలిగ్నిసి అపార్ట్మెంట్ గేటడ్ కమ్యూనిటీలో దొంగతనం జరిగింది. ఈ విషయంపై అపార్ట్మెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి.సి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే తమకు మోడి ఎలిగ్నిసి అపార్ట్మెంట్ గేటడ్ కమ్యూనిటీలో నెల నెల మెయిన్టనెన్స్ పేరుతో డబ్బులు తీసుకుంటూ ఎలాంటి సౌకర్యాలు అనగా సి.సి కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది, శానిటరీలాంటివి కల్పించడం లేదని బిల్డర్ సౌరభ్ మోడి, నిర్వాహకులు అశోక్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అపార్ట్మెంట్ వాసులు సూరారం పోలీసులకి ఫిర్యాదు చేశారు.

టిజిపిసిబి జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ సత్యనారాయణ రావు పదవీ విరమణ

డాక్టర్ ఎం సత్యనారాయణ రావును జ్ఞాపిక మరియు శాలువాతో సత్కరిస్తున్న బోర్డు సభ్య కార్యదర్శి జి రవి

హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త: తెలంగాణ కాలుష్యని యంత్రణ మండలి(టిజిపిసిబి) జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం. సత్యనారాయణ రావు పదవీ విరమణ సభ శనివారం జరిగింది. బోర్డు ఆవరణలో ఏర్పటు చేసిన కార్యక్రమలో సభ్య కార్యదర్శి జి.రవి మాట్లాడుతూ సత్యనారాయణ రావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన రిటైర్మెంట్ జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సంస్థకు ఆయన 36 సంవత్సరాలు అంకితభావంతో చేసిన సేవలను ప్రశంసించారు. సత్యనారాయణ మాదిరిగా ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని సూచించారు.తనకు సహకరించినందుకు అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిజిపిసిబి అధికారులు మరియు సహచరులు ఆయన పదవీకాలంలో తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. సిబ్బంది, అధికారులు శాలువా మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బి. రఘు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో చిన్నారులకు స్కూల్ బ్యాగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట,మే 31 ప్రభాతవార్త: పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎస్. శ్రీగణేష్ సూచించారు. శ్రీగణేష్ పౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం మోండా డివిజన్ రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని వివిధ మురికి వాడల్లో నివాసం ఉంటున్న పేద పిల్లల విద్యకు అవసరమైన నోటు పుస్తకాలు,పెన్నులు, బ్యాగ్‌లు, బూట్లు తదితర వస్తువులను స్వచ్ఛంద సంస్థల ద్వారా అందజేయిస్తామన్నారు. అదే విధంగా తన శక్తి మేరకు ఎస్.జి.ఎఫ్. సంస్థ ద్వారా కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరబోయిన సంతోష్ యాదవ్, నర్సింగరావ్, బాబురావ్, రౌతు రాజయ్య, పంగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్థి పన్ను కౌంటర్లను ఏర్పాటు చేయడం అభినందనీయం : తేలుకుంట

5వ వార్డు వాసవి నగర్‌లో ఆస్థపన్ను కౌంటర్‌ను ఏర్పాటు చేసిన కంటోన్మెంట్ బోర్డు

కంటోన్మెంట్,మే 31 ప్రభాతవార్త:

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ వార్డులలో జనవాసాల మధ్య ఆస్థి పన్ను వసూళ్ల కోసం కౌంటర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో యుద్ధ కారణాలతో ఈ చావని, టోల్ ఫ్రీ సర్వీస్‌లను నిలిపి వేయడంతో అంతరాయం ఏర్పడింది. తేలుకుంట సతీష్ గుప్త విజ్ఞప్తి మేరకు బోర్డు సిఈఓ స్పందించి శనివారం వాసవి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కౌంటర్‌ను ఏర్పాటు చేసి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

అడ్డగుట్టలో యాభై పడకల ఆసుపత్రిని నిర్మించాలి : సిపిఎం

అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలు

అడ్డగుట్ట,మే 31 ప్రభాతవార్త: దక్షిణ భారత దేశంలో అతి పెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్టలో యాభై పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా పనులు జరగడం లేదని సిపిఎం సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి ఎం.అజయ్ బాబు ఆరోపించారు. ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన అడ్డగుట్టలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించకపోవడం శోనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి అడ్డగుట్టలో యాభై పడకల ఆసుపత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు.

రిటైర్డ్ అధికారులకు పనేంటి? : ఆకుల సతీశ్

జీడిమెట్ల, మే 31, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ పరిధిలో 10 ఏళ్ల క్రితం రిటైర్డ్ అయిన ఇరిగేషన్ మాజీ ఏఈ శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ పర్యటనలో పాల్గొనటం ఏంటని బీజేపీ నేత ఆకుల సతీష్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనను విధుల నుంచి తొలగించారన్నారు. గతంలో జరిగిన అవినీతిపై కమిషనర్‌ను కలిసేందుకు వెళ్లిన మీడియాపై ఆయన దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు.

సంస్కృతి సంప్రదాయాలకు నెలవు హిందూ జీవనవిధానం : నటుడు సుమన్

రవీంద్రభారతి, మే 31 ప్రభాతవార్త :

హిందై జీవనవిధానం సంస్కృతి, కళలు, సంప్రదాయాల మేళవింపు, నెలవని ప్రముఖ సినీనటుడు డా. సుమన్ తల్వార్ అన్నారు. జీవిత పరమార్థమైన శాంతి సామరస్యాలు, అనురాగ బాంధవ్యాలను నెలకొల్పేవి, పరిరక్షించేవి సంగీత సాహిత్య కళలేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి, కన్వీనర్ రఘుశ్రీల నిర్వహణలో, లంక లక్ష్మినారాయణ సభాధ్యక్షతన రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో ప్రఖ్యాత గాయిని, సంగీత గురువు పద్మజ విశ్వాస్ జనపథం-జానపదం సంగీత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుమన్ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర జైళ్లు సంక్షేమశాఖల డైరెక్టర్ జనరల్ డా. సౌమ్యమిశ్రా, ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి సంగీత గురువు పద్మజవిశ్వాస్‌ను ఘనంగా సత్కరించి నవకళ తరంగిణి బిరుదు ప్రదానం చేసి ప్రసంగించారు. సర్వమత సామరస్యానికి ప్రతీకగా

పద్మజవిశ్వాస్‌ను నవకళ తరంగిణి బిరుదుతో సన్మానిస్తున్న సుమన్, సౌమ్యామిశ్ర, సంధ్యారాణి, రఘుశ్రీ, ఓలేటి తదితర అతిథులు

నిలుస్తూ భారతదేశంలో అనాధిగా హిందూధర్మం విరాజిల్లుతోందని, భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమే మన ప్రథమకర్తవ్యం ధర్మమని స్పష్టం చేశారు. సభకుముందు పద్మజ విశ్వాస్ నిర్వహించిన జనపథం-జానపదం సంగీత కార్యక్రమంలో ఆమె అన్నమయ్యకీర్తనలు, పలు అద్భుత జానపదగేయాలను సుమధురంగా ఆలపించి తరాల అంతరాలను రాగాలతో మేళవించి సంగీత వారసత్వాన్ని కొనసాగించారు. బుర్ర మోహన్‌కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా సంధ్యారాణి, రఘుశ్రీ, వేణుగీతికలు సభా సమన్వయం కావించారు.

ఆస్థిపన్ను వసూళ్లపైనే కాదు అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలి

- బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

నార్సింగి, మే 31 ప్రభాతవార్త : అధికారులూ... ఆస్థి పన్ను వసూళ్లపైనే కాదు, మున్సిపల్ అభివృద్ధిపైనా, ప్రజల సమస్యల పరిష్కారంపైనా దృష్టి పెట్టాలని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. శనివారం మణికొండ మున్సిపల్ పరిధిలోని సుందర్‌గార్డెన్ ప్రాంతంలో బిఆర్ఎస్ నేతల బృందం గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సీతారాం ధూళిపాళ, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ అధికారుల పాలనలో మణికొండ మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నుకున్న పాలకవర్గ సభ్యుల గడువు ముగిసిన తరువాత ప్రజల సమస్యలపై స్పందించే నాథుడే కరువయ్యాడన్నారు. అధికారులు ఏసీ కార్యాలయాల్లో కూర్చొని పేపర్ వర్క్ చేస్తే సరిపోదని, కాలనీలు, బస్తీలలో తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూసి, వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచి జీతాలు పొందుతున్నామన్న వాస్తవంను అధికారులు అనుక్షణం గుర్తుంచుకొని విధులు నిర్వహించాలని హితవు పలికారు. ప్రజలకు అధికారులు సేవకులని, వారిచ్చే డబ్బుల నుంచే జీతాలు తీసుకుంటున్నారన్నారు. పెరిగిన జనాభా కారణంగా పాత డ్రైనేజీ పైపుల సామర్థ్యం తగ్గిపోయి, డ్రైనేజి నీరు ఎక్కడికక్కడ రోడ్లపై పొంగుతుందన్నారు. పెద్ద పైప్‌లైన్ వేసి డ్రైనేజి వ్యవస్థను

మణికొండ సుందర్‌గార్డెన్ ప్రాంతంలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం.

ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. బహిరంగ మూత్ర విసర్జనను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్ల నిర్మాణం సమయంలో అధికారులు తనిఖీలు చేయకుండా, అలసత్వం వహించడం వలన వేసిన మూన్నాళ్లకే కంకర తేలి, గోతులు పడి వావహనదారులకు నరకం చూపిస్తున్నాయన్నారు. ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన అధికారుల అసమర్థత కారణంగా ప్రజలు బాధలు పడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల అలసత్వం వహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని బిఆర్ఎస్ ప్రతినిధులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, సుమ నళిని, హరి, చెరుకూరి బాలాజి, భానుచందర్, ఆరిఫ్, యాలాల కిరణ్, రాజేంద్ర ప్రసాద్, బుద్దోలు బాబు, శ్రీనివాస్ చారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

111మంది బౌద్ధ ఉపాసకులు, ఉపాసికులకు బుద్ధ విగ్రహాల పంపిణీ

బుద్ధవిగ్రహాల స్వీకర్తలతో గగన్‌మాలిక్, కె.కె.రాజా తదితర ప్రముఖులు

నాంపల్లి, మే 31 ప్రభాతవార్త :

గగన్‌మాలిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లత ఫౌండేషన్ నిర్వహణలో బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో ఉచితంగా ప్రముఖ బౌద్ధ ఉపాసకులు, ఉపాసికులకు కాంస్య బుద్ధ విగ్రహాల పంపిణీ కావించారు. బుద్ధ భగవానుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్, మహాత్మ జ్యోతిబాపూలే, బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేద్కర్, రాజమాత ఆహియాబాయ్ హోల్కర్‌ల సంస్కణార్థం, భారత రాజ్యాంగ అమృత మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా బుద్ధిజంను ప్రచారం చేస్తున్న 111మంది బౌద్ధ ఉపాసకులు, ఉపాసికులను సంస్థ వ్యవస్థాపకుడు ప్రఖ్యాత బుద్ధిష్టు గగన్‌మాలిక్, లతరాజా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కె.రాజా చేతులమీదుగా ఘనంగా సత్కరించి బుద్ధుడి కాంస్య విగ్రహాలను పంపిణీచేసి ఎంతగానో అభినందించి వారి విశేష సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గగన్‌మాలిక్ ఫౌండేషన్ చేస్తున్న నిర్విరామ సేవలను సవివరపరిచారు.

ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన పాతనగర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు

చార్మినార్,మే 31 ప్రభాతవార్త : ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను అత్

రచయిత మురళి మోహన్ రాజుకు గౌరవ డాక్టర్ ప్రధానం

మురళీమోహన్ రాజుకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేస్తున్న దృశ్యం

మలక్ పేట,మే 31, ప్రభాతవార్త: ఇంటర్నేషనల్ అచీవ్ మెంట్ అవార్డ్స్ మరియు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తమిళనాడు రాష్ట్రం హోసూరు లోని వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం ఘనం గా జరిగింది. ఈసందర్భంగా నగరానికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సామాజిక వేత్త, ప్రముఖ రచయిత మురళీమోహన్ రాజు కు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సాహిత్య, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను మురళి మోహన్ రాజు నిర్వహించారు. మురళీమోహన్ రాజు గత 18 సంవత్సరాలుగా చేస్తున్న సాహిత్య సేవల్ని గుర్తిస్తూ సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, కరాటే వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ కరాటే శ్రీనాథ్, విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ లయన్ ఎస్.బి..చబ్బి, విశ్రాంత డిప్యుటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి.ఎస్.అంగడి, తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా మహేష్

వనస్థలిపురం. మే31. ప్రభాతవార్త : వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా టి.మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాచకొండ సి.పి. సుధీర్ బాబు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 2007 బ్యాచ్ కి చెందిన మహేష్ గతంలో చైతన్యపురి,చోటుప్పల్, సి.సి.ఆర్.బి.పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. సి.సి.ఆర్.బి.నుండి బదిలీ పై వన స్థలిపురం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.ఇక్కడ విధులు నిర్వహించిన సి.ఎచ్.శ్రీనివాస్ బదిలీ పై వెళ్ళారు.శనివారం బాధ్యతలు స్వీకరించిన మహేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజల సహకారం తోనే నేరాలు అదుపు చేయవచ్చన్నారు.

వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న టి.మహేష్.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్

మల్కాజిగిరి మే31,ప్రభాతవార్త : సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా పలు సమస్యలపై మాట్లాడిన శ్రవణ్ గత రెండు ఫేస్ లలో ఇచ్చిన నిధులకు జోనల్ కమీషనర్‌కి ధన్యవాదాలు తెలిపారు.అయితే హార్టికల్చర్ డిపార్ట్మెంట్ పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. త్వరలో మొదలు పెట్టనున్న వన మహోత్సవం లో ఔషాదీ, పూల మొక్కలు పంచాలని, పార్కులను అభివృధి చెయ్యాలని కోరారు.మొనసూన్ యాక్షన్ ప్లాన్ లో చెర్యలు వెంటనే చెప్పట్టాలని కోరారు. ముక్యంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ కోసం ఇంకుడు గుంతలకు ప్రత్యేక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతి పాదకన చెర్యలు చెప్పట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో జోనల్ కమీషనర్ రవి కిరణ్, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్

మల్కాజిగిరి మే31,ప్రభాతవార్త : మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు శనివారం జోనల్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. గౌతమ్ నగర్ డివిజన్లో పలు కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ను కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామయ్య తెలిపారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

తుర్కయంజాల్ మే 31(ప్రభాత వార్త) తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఉమార్ ఖాన్ గూడలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ మరియు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి శనివారం వారు మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకోవాలని వారికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయు ఆరోగ్యాలతో మంచిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ , తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిత ధనరాజ్ గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాది రెడ్డి, మాజీ సర్పంచ్ కందాల రంగారెడ్డి , మాజీ ఎంపీటీసీ ప్రమీల కృష్ణారెడ్డి , బండారి వెంకటేష్ , కావాడపు శివారెడ్డి, నల్ల బలవంత్ రెడ్డి, సామ ధన్ పాల్ రెడ్డి , బండారు రమేష్, నల్ల నరసింహారెడ్డి, గుండ్ల రంగయ్య గౌడ్,గజ్జలధాన్ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి , సామ శ్రీనివాస్ రెడ్డి, బండారు దానయ్య, నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి : చేకోలేకర్ లక్ష్మీబాయి

మలక్ పేట , మే 31, ప్రభాతవార్త: రైతులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎస్ జి ఎస్ దామోదర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రేడ్ 1 కార్యదర్శి చిలుకా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మలక్ పేట్ శుభకరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎస్ జి ఎస్ దామోదర్ పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి , హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారదర్శంగా మార్కెట్ ను నిర్వహించాలన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఎస్ జి ఎస్ దామోదర్ సమర్థవంతంగా బాధ్యత నిర్వహించారని కొనియాడారు. ఎస్ జి ఎస్ గా పదవి విరమణ చేసిన దామోదర్ శేష జీవితం ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షించి, పుష్పగుచ్చలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు . అదే విధంగా మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ మల్లేశం, ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రసాద రావు, సంయుక్త సంచాలకులు రాజశేఖరరెడ్డి, పలువురు ఆధికారులు, సిబ్బంది, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు దేవర రాజేశ్వర్, తేలుకుంట్ల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బక్రీద్ వివేకానంద్ , వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు దుగ్గు జగదీష్, మాదారం కృష్ణ, కిషన్ సింగ్, అశోక్ గౌడ్, మాజీ చైర్మన్లు అనిత నాయక్, రాదా, మాజీ వైస్ చైర్మన్ భూమేష్, మాజీ డైరక్టర్లు వంజరి వినోద్ కుమార్, మైల రవికాంత్, వంజరి ప్రవీణ్ కుమార్, వ్యాపారస్తులు చిగుమల శంకర్, కెవి రెడ్డి, శంకర్ మహతో ,కృష్ణ, అయ్యన్న గారి పాండు, అనిల్, అనంతరెడ్డి తదితరులు ఎస్ జి ఎస్ దామోదర్ కు పుష్పగుచ్చాను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న డైరెక్టర్ లక్ష్మీబాయి, చిత్రంలో చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ, గ్రేడ్ 1 కార్యదర్శి చిలుకా నరసింహారెడ్డి తదితరులు

స్థానికుల కోరిక మేరకే పార్కు అభివృద్ధి : మధుయాష్కీ

వనస్థలిపురం. మే.31.ప్రభాతవార్త : వనస్థలిపురం డివిజన్ పేస్ టు బీకేఎస్ గ్రౌండ్ లో సుమారు 30 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీవాసుల తో కలిసి శనివారం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బికేఎస్ గ్రౌండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా నిలిచిందని, ప్రశ్నించిన వారిపై యువత మత్తులో దౌర్జన్యాలకు దిగి కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకురావడంతో పోలీసులతో మాట్లాడి వారి సహకారంతో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తిరుగుతున్న బిఆర్ఎస్ నేతలు అక్కడ ప్రజల అవసరాల అనుగుణంగా పనులు చేసిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇగోను పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి పనిచేయాలన్నారు. కాంట్రాక్టులు కమిషన్ల కోసం పనిచేసిన బిఆర్ఎస్ నేతలు జిహెచ్ఎంసి నిధులను కూడా కాలేశ్వరం కు తరలించారని ఆరోపించారు. గ్రేటర్ లో ప్రజలు చెల్లిస్తున్న పన్నుల ను వారి అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. వనస్థలిపురం ఫేజ్ 2 బికేఎస్ గ్రౌండ్ లో పార్క్ సుందరీ కరణ, వాకింగ్ ట్రాక్, యోగ షెడ్ మోలిక, సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. కాలనీలో నాలుగు రోడ్ల అభివృద్ధికి సుమారు 60 లక్షల నిధులు కార్పొరేటర్ మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఎల్బీనగర్ అభివృద్ధికి 180 కోట్ల నిధులు వేచ్చిచ్చిందని మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్, ఎల్ బి నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు నేలపాటి రామారావు , పాశం అశోక్ గౌడ్, గజ్జి భాస్కర్ యాదవ్, భీమిడి రామకృష్ణారెడ్డి,గణేష్, డాక్టర్ సెల్ శ్రీనివాస్ చారి, సామ మహేశ్వర్ రెడ్డి, రమేష్ నాయక్, బాల్రెడ్డి, భాను, కవిత, సాయి కిరణ్ గౌడ్, కాలనీవాసులు శోభ, సబీర రామ్ రెడ్డి ,బీరప్ప పాల్గొన్నారు.

బి.కె.ఎస్.పార్కులో అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న మధుయాష్కీ గౌడ్,కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి.

ఘనంగా బీరప్ప స్వామి, కామరాతిదేవిల కళ్యాణోత్సవాలు ప్రారంభం

ఉత్సవాల ప్రారంభం సందర్భంగా బాలాపూర్ గ్రామంలో సాంప్రదాయబద్ధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న కురుమలు

పుట్ట కప్పుట కార్యక్రమంతో అంకురార్పణ చేస్తున్న పెద్ద కురుమ, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ కురుమలు

సరూర్‌నగర్, మే 31 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలాపూర్ బీరప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తొలి రోజు శనివారం స్వామి వారికి పుట్ట కప్పుట కార్యక్రమంతో కళ్యాణ ఉత్సవాలను గ్రామ కురుమలు సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. అదే విధంగా స్వామివారికి గంగ జల్దీ, గంగ పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో శాస్త్ర ప్రకారం ఐదు బోనాలను తీశారు. ఈ కార్యక్రమాల్లో బాలాపూర్ పెద్ద కురుమ కొంగ్రు మల్లేష, సెల్వోజి గుండ్ల రమేష్, గణాని మేకల మల్లేష్, బాలాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఇక్కె సత్యనారాయణ, బీరప్ప ఆలయ చైర్మన్ రావుల మల్లేష్, రావుల మహేందర్, ఇక్కె శ్రీశైలం, రావుల లింగం, మేకల సంజీవ, మేకల కిరణ్‌కుమార్, ఇక్కె శ్రీనివాస్, జోరల ప్రభాకర్, చిత్తాపురం బల్వంత్, జెట్ట రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రేపు బీరప్ప స్వామి, కామరాతిదేవిల కళ్యాణ ఘట్టం కాగా ఉత్సవాల్లో ముఖ్యమైన ఘట్టం బీరప్ప స్వామి, కామరాతిదేవిల కళ్యాణోత్సవం సోమవారం జరుగ నుంది. గ్రామ శివార్లలోని బాలాపూర్ పెద్ద చెరువు సమీపం లోనున్న బీరప్ప స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడానికి నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం గం. 11.15 నిమిషాలకు స్వామి వారి కళ్యాణాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్య క్రమం సందర్భంగా పలువురు ప్రముఖులు బీరప్ప స్వామి ఆల యాన్ని సందర్శించనున్నారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించు కొని భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వాహకులు కోరారు.

బడంగ్‌పేట్ పిహెచ్‌సిలో ఉచిత దంత వైద్య శిబిరం

దంత పరీక్షల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న పారిజాత తదితరులు

సరూర్‌నగర్, మే 31 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడలోనున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జై దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంత వైద్యానికి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, టింగ్లికర్ రఘు దంత వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంకరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఒ.యూ నూతన ఇన్స్పెక్టర్ నాయకుడుకు సత్కారం

తార్నాక, మే 31 ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీ నూతన ఇన్స్పెక్టర్‌గా ఇటీవల పదవీ భాధ్యతలు స్వీకరించిన అప్పల నాయకుడును సీనియర్ నాయకులు, సామాజిక వేత్త ర్యాల రాజేందర్ యాదవ్‌తో పాటు ఆయన బృందం మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాకప్పి అభినం దనలు తెలిపారు.

ఒ.యూ నూతన ఇన్స్పెక్టర్ అప్పల నాయకుడుకు జ్ఞాపికను అందజేస్తున్న రాజేందర్ యాదవ్

లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 31 ప్రభాతవార్త : ఉప్పల్ మండల పరిధిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన చెక్‌లను శనివారం తహసీల్దార్ టి.వాణిరెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన లబ్దిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేదలకు తగు చేయూత అందిస్తున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా తులం బంగారం కూడా ఇవ్వాలని సూచించారు. పేదల కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన పేదలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకుల మహేందర్, పిల్లి నాగరాజు, బి.నిరంజన్ చారి, చిలుగూరి శ్రీకాంత్, కడిగె శేఖర్, పలువురు రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టు సురేష్‌కు పలువురి ఘన నివాళి

ఉప్పల్, మే 31 ప్రభాతవార్త : గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు సురేష్‌కు పలువురు పార్టీ నేతలు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన సురేష్ ఇంట్లో కింద పడిపోవడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు బందువులు తెలిపారు. సురేష్ మరణవార్త తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, పలువురు పార్టీ నేతలు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

నూతన పాలక మండలి సభ్యులతో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

సైదాబాద్, మే 31 ప్రభాతవార్త: చారిత్రక నేపథ్యం కలిగిన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు శనివారంన ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, అనుముల రవీందర్‌రెడ్డి, పూల నాగరాజు, జనుంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, దిండు ప్రవీణ్‌గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగం శెట్టి శ్రీనివాస్, నారాయణ దుర్గారెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, కె.కవిత, ఓరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన అర్చకులు ఎస్. అంబాప్రసాద్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏడాది పాటు పాలక మండలి సభ్యులు పదవిలో కొనసాగనున్నారు. పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నూతన పాలకమండలి కృషి చేయాలని సూచించారు. దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్ సమక్షంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి లావణ్య నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం పాలకమండలి సభ్యులకు గత పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

యుజిడి సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

యుజిడి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మే 31 ప్రభాతవార్త: భూలక్ష్మినగర్‌లోని యుజిడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. బస్తీలో నెలకొన్న యుజిడి సమస్యను వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ డివిజన్‌లో యుజిడి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందర్‌గౌడ్, హరినాథ్, బాలరాజు, నారాయణ, మనోహర్, లక్ష్మణ్, కనకమ్మ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఐఎస్ సదన్ డివిజన్ కమిటీ నియామకం

సైదాబాద్, మే 31 ప్రభాతవార్త: బిజెపి ఐఎస్ సదన్ డివిజన్ పూర్తి స్థాయి కమిటీని డివిజన్ ఇంఛార్జి పుప్పాల శ్రీనాథ్ ప్రకటించారు. ఇప్పటికే డివిజన్ అధ్యక్షుడిగా గంగిరెడ్డి గిరిధర్‌రెడ్డి నియామకం జరుగగా మిగతా కమిటీని కూడా ప్రకటించారు. డివిజన్ ప్రధాన కార్యదర్శులుగా బొమ్మల ప్రశాంత్, విశాల్‌గౌడ్, కోశాధికారిగా షాలిని నాయక్, ఉపాధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, మధుమతి, ముఖేష్, అమరేష్ రెడ్డి, కార్యదర్శులుగా వెంకటరమణ, అరుణ్ కుమార్, బోనగిరి వెంకట్, కుమారి, రాజశేఖర్‌రెడ్డి, రాజేష్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపిలో పనిచేయడం అంటే దేశానికి, ధర్మానికి సేవ చేసే అదృష్టంగా భావించాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు బిజెపిలో తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరేందర్‌బాబు, యాకుత్‌పుర అసెంబ్లీ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తోట అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు బుస్సు శ్రీకాంత్‌రెడ్డి, రేణుక ముదిరాజ్, సుష్మ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యలపై జలమండలి ఆఫీసు ముట్టడి

జలమండలి ఎండీకి సమస్యలు విన్నవిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

ఉప్పల్, మే 31 ప్రభాతవార్త : మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో మురుగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు శనివారం జలమండలి కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపి ఈటల రాజేందర్‌తోపాటు, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. మంచినీటి సరఫరాలో లోపాలు, నీటి పైప్‌ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని బిజెపి నేతల వినతి

ఉప్పల్, మే 31 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం అర్హులందరికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మార్నెని ఫణీందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హబ్సిగూడ డివిజన్ ఎస్ఇ ప్రతీమ షోమేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌లో విద్యుత్ స్థంభాలు ఒరిగిపోయి ఉన్నాయని, సౌత్ స్వరూప్‌నగర్, శాంతినగర్, రాఘవేంద్రనగర్, భరత్‌నగర్‌లలో యుద్ధప్రాతిపధికన సరిచేయాలని సూచించారు. విద్యుత్ స్థంభాలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించాలని, ఎలివేటెడ్ కారిడార్ వెంట వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు మార్పుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు శామీర్‌పేట ధర్మారెడ్డి, యు.బల్వంతాచారి, తీగ విఠల్‌రావు, ప